# VCET MEGA CAMPUS PLACEMENT DRIVE ON 21ST JULY 2026

## COMPANIES ATTENDED

**FRANKLIN TECH**

**DIGITIDE**

**SAGILITY**

**SUTHERLAND**

# REGISTRATION BY CANDIDATES






# WELCOMING THE COMPANY’S REPRESENTATIVES






# PREPLACEMENT TALK BY

# SRI SHIVAKUMAR.R


# CEO

# FRANQLIN TECH SYSTEM PVT.LTD





# STUDENTS ATTENDING WRITTEN TEST





# GROUP DISCUSSIONS IN PROGRESS





# INTERVIEWS BY COMPANIES HR'S





# SELECTED STUDENTS WITH PRINCIPAL, MANAGEMENT, COMPANIES HR'S,

# T.P.O, HOD'S AND FACULTY






# FELICITATIONS TO

# SRI SHIVA KUMAR CEO

# AND OTHER COMPANY HR'S

# BY COLLEGE MANAGEMENT,PRINCIPAL,T.P.O






# SELECTED STUDENTS WITH OFFER LETTERS






# POPULAR PRINT MEDIA COVERAGE ABOUT CAMPUS PLACEMENT DRIVE

## విశ్వేశ్వరయ కళాశాల లో క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ విజయవంతం




ఇబ్రహీంపట్నం ప్రతినిధి, జులై 21,(జనం వాయిస్ ): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని విశ్వేశ్వరయ కళాశాలలో మంగళవారం రిలయన్స్ ఫౌండేషన్, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌కు యువత నుంచి విశేష స్పందన లభించింది.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, ఉద్యోగ మార్కెట్‌కు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రిలయన్స్ ఫౌండేషన్ స్కిల్లింగ్ కార్యక్రమాలు,మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఉపాధి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నాయి. ఈ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో ప్రముఖ సంస్థలైన సదర్లాండ్, సోజిలిటీ,డిజిటైడ్, ఫ్రాంక్లిన్ టెక్ కంపెనీలు పాల్గొని అభ్యర్థుల ఇంటర్వ్యూలను నిర్వహించాయి. వివిధ విద్యార్హతలు కలిగిన యువత తమ ప్రతిభను ప్రదర్శించి ఉద్యోగ అవకాశాల కోసం పోటీపడ్డారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంస్థల ప్రతినిధులు అభ్యర్థుల కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం,ఉద్యోగానికి అవసరమైన ఇతర అంశాలను పరిశీలించారు. అర్హత సాధించిన అభ్యర్థులను తదుపరి ఎంపిక ప్రక్రియకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రిలయన్స్ ఫౌండేషన్,మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి రిక్రూట్‌మెంట్ కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ కె.సుధాకర్, సెక్రటరీ కె.లక్ష్మీనారాయణ,ట్రెజరర్ బి శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రమేష్,టిపిఓ జయప్రకాశ్ రెడ్డి, హెచ్ఓడీలు ,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

---




## విశవేశ్వరయ్య ఇంజినీరింగ్ కళాశాలలో క్యాపస్ రిక్రూట్ మెంట్ డ్రైవ్ విజయవంతం

నవతెలంగాణ-ఆదిబట్ల

రిలయన్స్ ఫౌండేషన్,మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మంగళవారం సంయుక్తంగా నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ లో యువత నుంచి విశేష స్పందన లభించింది. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, ఉద్యోగ మార్కెట్‌కు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా ఆదిబట్ల సర్కిల్ పరిధి బొంగ్లూర్ గేట్ సమీపంలోని స్థానిక విశ్వేశ్వరయ్య ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని రిలయన్స్ ఫౌండేషన్,మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి రిక్రూట్‌మెంట్ కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో ప్రముఖ సంస్థలైన సదర్లాండ్ (Sutherland), సోజిలిటీ (Sogility), డిజిటైడ్ (Digitide), ఫ్రాంక్లిన్ టెక్ (Franklin Tech) కంపెనీలు పాల్గొని, అభ్యర్థుల ఇంటర్వ్యూలను నిర్వహించినట్టు తెలిపారు. కళాశాల చైర్మెన్ డాక్టర్ కె. సుధాకర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంస్థల ప్రతినిధులు అభ్యర్థుల కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం, ఉద్యోగానికి అవసరమైన ఇతర అంశాలను పరిశీలించారు. అర్హత సాధించిన అభ్యర్థులను తదుపరి ఎంపిక ప్రక్రియకు ఎంపిక చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కె.లక్ష్మీనారాయణ, ట్రెజరర్ బి.శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమేష్, టీపీఓ జయప్రకాశ్ రెడ్డి, హెచ్ఓడీలు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.